



# వన్ నేషన్

RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

సంపుటి: 16 సంచిక: 317 ఎడిటర్: కె.యువరాజ్ గురువారం 27-8-2026 పేజీలు: 4 వెల: రూ.3/-



వన్ నేషన్
దినపత్రికను
ఆదరిస్తున్న పాఠకులకు,
ప్రకటనకర్తలకు,
శ్రేయోభిలాషులకు
మా హార్థిక
శుభాకాంక్షలు


# గ్రామాల నుంచి ఒలింపిక్స్ దాకా!

**- కొరియా నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీతో యంగ్ ఇండియా స్పోర్ట్స్ వర్సిటీ అవగాహన ఒప్పందం - 2036 ఒలింపిక్స్‌లో పతకాలు సాధించేలా ప్రోత్సాహం - 'ఎక్స్'లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడి**



**హైదరాబాద్, ఆగస్టు 26 (వన్‌నేషన్):**రాష్ట్రంలోని గ్రామాలు, పట్టణాల్లో ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి.. అంతర్జాతీయ స్థాయి శిక్షణతో వారిని ఒలింపిక్స్ వేదిక వరకు తీసుకెళ్లే దిశగా ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ.. దక్షిణ కొరియాలోని ప్రతిష్ఠాత్మక 'కొరియా నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీ (కేఎన్ఎస్‌యూ)'తో అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. ఇందుకు సంబంధించి బుధవారం 'ఎక్స్' వేదికగా కీలక అంశాలను ఆయన పంచుకున్నారు. ప్రపంచ స్థాయి క్రీడా శిక్షణ, స్పోర్ట్స్ సైన్స్, హైపెర్ఫార్మెన్స్ ఎడ్యుకేషన్ తదితర రంగాల్లో ఈ భాగస్వామ్యం దోహదపడుతుందన్నారు. తెలంగాణ క్రీడా ప్రతిభకు ప్రపంచస్థాయి శిక్షణ, క్రీడా విజ్ఞానం, అత్యుత్తమ శిక్షణ విధానాలను అనుసంధానించే వారధిగా ఈ భాగస్వామ్యం నిలుస్తుందన్నారు. అథ్లెట్ ట్రైనింగ్, స్పోర్ట్స్ సైన్స్, హైపెర్ఫార్మెన్స్ ఎడ్యుకేషన్‌లో కేఎన్ఎసయూ అనుభవాన్ని తెలంగాణ యువ క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకురావాలన్నదే తమ లక్ష్యమని పేర్కొన్నారు. గత దక్షిణ కొరియా పర్యటన సందర్భంగా తాను, కేఎన్ఎసయూ ఉన్నత ప్రతినిధి బృందంతో సమావేశమైన విషయాన్ని సీఎం గుర్తుచేశారు. కేఎన్ఎస్‌యూ అధ్యక్షుడు మూన్ వోన్-జే సహా ఉన్నతస్థాయి ప్రతినిధులతో అప్పట్లో విస్తృత చర్చలు జరిపినట్లు తెలిపారు. ప్రతిపాదిత యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీతో, కేఎన్ఎసయూ భాగస్వామ్యంపై ఆ సందర్భంగా చర్చలు జరిగాయని, ఇప్పుడు అవి ఎంవోయూ రూపంలో కార్యరూపం దాల్చాయని వెల్లడించారు. ప్రపంచ క్రీడా రంగంలో కేఎన్ఎస్‌యూకు ఉన్న ప్రాధాన్యాన్ని పారిస్ ఒలింపిక్స్ ఫలితాలు చాటి చెబుతున్నాయని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పారిస్ ఒలింపిక్స్‌లో దక్షిణ కొరియా సాధించిన 32 పతకాల్లో 16 పతకాలు కేఎన్ఎసయూలో శిక్షణ పొందిన క్రీడాకారులే సాధించారని తెలిపారు.




**- నేపాల్‌లో భోటేకోశి, త్రిశూల్ నదుల ఉగ్రరూపం.. గ్రామాల్ని సమాధి చేసిన బురద, బండలు - ఆచూకీ లేని వందలాది యాత్రికులు.. 403 మంది విదేశీ పర్యాటకుల గల్లంతు - ఇందులో 105 మంది భారతీయులు, 37 మంది ఎన్ఆర్ఐలు.. 77 మంది 'ఈషా' భక్త బృందం**

**న్యూఢిల్లీ, ఆగస్టు 26 (వన్‌నేషన్):** కళ్లు మూసి తెరిచేలోపే కొండచరియలు విరిగిపడ్డాయి. నదులు ఉగ్రరూపం దాల్చాయి. ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పరుగులు తీస్తున్న అమాయక ప్రజలను ఐదంతస్తుల ఎత్తున విరుచుకుపడ్డ రాకాసి వరదనీటి అలలు తన్నుకుపోయాయి. ఎక్కడి వారు అక్కడే.. జలసమాధి అయ్యారు. హిమాలయాల ఒడిలో ఉన్న నేపాలీ గ్రామాలను క్షణాల్లోనే శ్మశాన నిశ్శబ్దంలోకి నెట్టేసిన మహా విపత్తు ఇది. కనీవినీ ఎరుగని ఈ జల ప్రళయం అటు చైనాలోని టిబెట్, ఇటు నేపాల్ సరిహద్దు గ్రామాలు, పట్టణాలను తుడిచిపెట్టేసింది. ఈ దారుణ ప్రకృతి విలయానికి సుమారు 157 మంది వరకు ప్రాణాలు కోల్పోగా, 1000 మందికి పైగా గల్లంతైనట్టు ప్రాథమికంగా అందిన సమాచారం ఆధారంగా తెలుస్తోంది. కైలాస మానస సరోవరం యాత్ర కోసం వెళ్లిన సుమారు వందలాది మంది భక్తుల ఆచూకీ కూడా తెలియరావడం లేదు. ప్రాణనష్టం గణనీయంగా పెరిగే అవకాశం ఉంది. 91 మంది వరకు గాయపడ్డారు. 93 మందిని కాపాడారు.

# పోచారం డివిజన్‌లో గ్రామ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పెద్దపీట...

**నూతన అధ్యక్షులకు నియామక పత్రాల అందజేత...**



**మేడ్చల్ /పోచారం/ఆగష్టు 26/వన్ నేషన్ :** మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా పరిధిలోని పోచారం డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత పటిష్టం చేసే దిశగా కీలక అడుగు పడింది. పోచారం డివిజన్ పరిధిలోని వివిధ గ్రామ శాఖలకు నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులకు నియామక పత్రాలను ఘనంగా అంద జేశారు.మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, పోచారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కర్రే రాజేష్, మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఇటికాల కృష్ణారెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చే సి నూతన అధ్యక్షులకు నియామక పత్రాలు అందజే సి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార మే లక్ష్యంగా పనిచేయాలి: ఈ సమావేశంలో నాయకు లు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీని అట్టడుగు స్థాయి నుంచి బలోపేతం చేయా ల్సిన బాధ్యత నూతన అధ్యక్షులపై ఉందన్నారు. రాబోయే కాలంలో ప్రతి కార్యకర్త ఉత్సాహంతో పనిచేసి పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపు నిచ్చారు.గ్రామ స్థాయిలో నాయకులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రజల సమస్యలను ఎప్పటి కప్పుడు గుర్తించి, వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాల ని కోరారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లో కి విస్తృతంగా తీసుకెళ్తూ పార్టీకి మరింత ఆదరణ తెచ్చేలా ప్రతి ఒక్కరూ సమన్వయంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో

2లో

# ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు



**ఎమ్మిగనూరు, ఆగస్టు 26 (వన్‌నేషన్):** ఎమ్మిగనూరు పట్టణంలో మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని ఆయా మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక జామియా మసీద్ నుండి ముస్లిం సోదరులు జెండా చేతబట్టి నారే తక్బీర్ అల్లాహు అక్బర్ అంటూ నినాదాలు చేస్తూ ప్రదర్శన నిర్వహించారు. స్థానిక జామియా మసీద్ నుండి ముస్లిం సోదరులు జెండా చేతబట్టి నారే తక్బీర్ అల్లాహు అక్బర్ అంటూ నినాదాలు చేస్తూ ప్రదర్శన నిర్వహించారు. జామియా మసీదు, ఖునీ పంజా మైదానం, సున్నం బట్టి మసీదు, గోనెగండ్ల రోడ్డు, హాఫిజ్ మసీదు, గాంధీ సర్కిల్, సోమప్ప సర్కిల్ మీదుగా తిరిగి జామియా మసీ దు వరకు శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ముస్లిం సోదరులు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నా రు.


వన్ నేషన్
RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ప్రజల పక్షాన నిలబడాలని



అనుకుంటున్నారా?
బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా?
అయితే రండి...



తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా జిల్లాలు, మండలాల వారీగా పనిచేసే విలేకరులు కావలెను.

9948222240

# ఎగ్స్ అండ్ లెగ్స్ లో ఎంతో రుచికరమైన నాన్ వెజ్ ఫుడ్ ఐటమ్స్



**నాగోల్/వన్ నేషన్:** నాగోల్ బండ్లగూడ ఆనంద్ నగర్ నుండి తట్టి అన్నారం వెళ్లే దారిలో మత్తు గూడా లో తాజా టిఫిన్స్ పక్కన ఎగ్స్ అండ్ లెగ్స్ లో ఎంతో రుచికరమైన నాన్ వెజ్ ఫుడ్ ఐటమ్స్ లభిస్తున్నాయి. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ మావద్ద అన్ని రకాలైన నాన్ వెజ్ ఫుడ్ ఐటమ్స్ చికెన్ ఫ్రై, అపోలో ఫిష్, బాయిల్డ్ ఎగ్స్, ఆమ్లెట్, ఎగ్ ఫ్రై, ఎగ్ బురుజి, లెగ్ పీస్ సరికొత్త రుచితో సుచి శుభ్రతతో ఎంతో అనుభవజ్ఞులైన చెఫ్ తో రీజనబుల్ రేట్లలో లభిస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి రంగులు, ప్రిజర్వేటివ్స్ లేకుండా నాచురల్ మసాలా దినుసులు తమ వంటల్లో వాడతామని అన్నారు. రీజనబుల్ రేట్లలో ఒక ఇంటి రుచిని ఆరోగ్యకరమైన ఫుడ్ ను ప్రజలకు అందించాలనే ఉద్దేశంతో ఈ ఎగ్స్ అండ్ లెగ్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఒక ఫైవ్ స్టార్ హోటల్ టేస్ట్ మాదిరిగా మా వద్ద ఫుడ్ ఉంటుందని పేర్కొన్నారు. తింటే నోటికి మాత్రమే కాదు కడుపులో కూడా రుచిగా మరియు పరిశుభ్రత గా ఉంటుందని అన్నారు. ఒక్కసారి ఇక్కడికి విచ్చేయండి మీకు తప్పకుండా మా ఫుడ్ నచ్చుతుందని అది మా గ్యారెంటీ అని హామీ ఇచ్చారు. నచ్చితే అందరికీ చెప్పండి నచ్చకపోతే మాతో చెప్పండని కోరారు. మరిన్ని వివరాల కొరకు 7288051851, 9491293992 నెంబర్లకు సంప్రదించాల్సిందిగా సూచించారు. ఇక్కడ ఫుడ్డు చాలా టేస్టీగా ఉందని రెయిన్బో రేట్లలో ఉందని తెలిపారు.

# ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి

## బీజేపీ రాష్ట్ర నాయకుల డిమాండ్



**హైదరాబాద్ /ఆగష్టు 25/వన్ నేషన్ :** ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాట మాడుతోందని బీజేపీ నాయకులుతీవ్రస్థాయి లో మండిపడ్డారు. ఈ నేపథ్యం లో వెంటనే బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, హైదరాబా ద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయం వద్ద బీజేపీ తెలంగా ణ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు ఆధ్వర్యంలో రెండు రోజుల నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షా కార్యక్రమంలో రాష్ట్రం లోని నలుమూలల నుంచి బీజేపీ రాష్ట్ర నాయకులు, కార్యకర్తలు మరియు విద్యార్థులు అధిక సంఖ్య లో పాల్గొని ఆ దీక్షకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా బీజేపీ బిల్డర్స్ సెల్ కన్వీనర్ పాలకుర్తి శేషగిరిరావు నిరా హార దీక్షలో పాల్గొని మాట్లాడుతూ.. ప్రభుత్వం వెంటనే ప్రైవేట్ విద్యా సంస్థలకు చెల్లించవలసిన ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేసి విద్యార్థుల భవిష్యత్తుకు బాసటగా నిలవాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఇప్పటివరకు కొన్ని లక్షల మందికి పైగా విద్యార్థులకు రియంబర్స్ మెంట్ అంద లేదని, దీని వల్ల వారి చదువులు అగ మ్య గోచరం గా మారామని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రం లో రోజు రోజుకూ విద్యా ప్రమాణాలు దెబ్బ తింటున్నా యని, కాలేజీల లో అధిక ఫీజులను నియంత్రించి సకాలంలో బకాయిలు చెల్లించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆయ న నిలదీశారు. లేనిపక్షంలో మేడ్చల్ జిల్లాలోని మండ లా ల వారీగా ఆందోళనల ను మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# ముంబై తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేస్తాం

## 15 రోజుల్లో ముంబైలో సమావేశం నిర్వహిస్తామని హామీ



**హైదరాబాద్, ఆగస్టు 26 (వన్‌నేషన్):** హైదరాబాద్‌లోని తెలంగాణ అమరవీరుల స్తూపం (అమరజ్యోతి) వద్ద తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ ప్రతినిధులతో ముంబై తెలంగాణ ఉద్యమకారుల బృందం బుధవారం సమావేశమైంది. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ముంబైలో నిర్వహించిన ఉద్యమాలు, ఆందోళనలు, ర్యాలీలు తదితర కార్యక్రమాలకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు, పత్రికా కథనాలు, ఇతర ఆధారాలను కమిటీకి సమర్పించింది. తెలంగాణలోని ఉద్యమకారులకు అందుతున్నట్లుగానే ముంబైలో ఉద్యమించిన అర్హులైన వారికి కూడా తగిన గుర్తింపు, న్యాయం కల్పించాలని ప్రతినిధులు కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీకి చెందిన గౌరవ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ ఎం. కోదండరాం గారు, గౌరవ మాజీ ఎమ్మెల్సీ సభావత్ రాములు నాయక్ గారు, గౌరవ కమిటీ సభ్యులు మోతె శోభన్ రెడ్డి గారు తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ ఉద్యమ సంఘీభావ వేదిక స్టీరింగ్ కమిటీ సభ్యులు అక్కనపెల్లి దుర్గేష్, ఏలిజాల శ్రీనివాస్, బత్తుల లింగం, పొట్ట వెంకటేష్, గుండారపు శ్రీనివాస్‌తోపాటు మొత్తం 25 మంది ప్రతినిధుల బృందం సమావేశంలో పాల్గొంది. ముంబైలో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన ఉద్యమంలో పాల్గొన్న ప్రతి అర్హుడికి గుర్తింపు కల్పించే వరకు తమ ప్రయత్నాలు కొనసాగిస్తామని ప్రతినిధులు తెలిపారు.

# మిలాద్-ఉన్-నబీ సందర్భంగా ఖాద్రి బాగ్ లో ప్రారంభమైన ర్యాలీ



**హైదరాబాద్, ఆగస్టు 26 (వన్‌నేషన్):** పవిత్రమైన మిలాద్-ఉన్-నబీ సందర్భంగా ఖాద్రి బాగ్ లో ప్రారంభమైన ర్యాలీ ముస్లిం సోదరులతో కలిసి ర్యాలీలో పాల్గొన్న ప్రభుత్వ సలహాదారులు శ్రీ వి హనుమంతరావు గారు, శ్రీ వి హనుమంతరావు గారు మాట్లాడుతూ శాంతి సహనంతో పండుగను జరుపుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వెంకట్ బల్మూర్, ఖైరతాబాద్ అధ్యక్షులు మోతా రోహిత్ పులి జగన,, పిసిసి కార్యదర్శి శంభుల శ్రీకాంత్ గౌడ్, పి రామ్మోహన్, షేక్ జమీర్ జాంగిర్ భాయ్ కమిటీ సభ్యులు సలీం భాయ్, సమీయుల్లా, మమ్మద్ ఫరీద్,

# మాధవరంలో ఎన్డీఏ కూటమి సమావేశం



**కర్నూలు, ఆగస్టు 26 (వన్‌నేషన్):** మాధవరం గ్రామంలో ఎన్డీఏ కూటమి సమావేశం జరిగింది. స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కండి అని పిలుపునిచ్చారు. కర్నూలు జిల్లా ఇన్చార్జి మంత్రి నిమ్మల రామానాయుడు, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఎన్ రాఘవేంద్ర రెడ్డి, జనసేన పార్టీ ఇంచార్జ్ వాల్మీకి బి లక్ష్మన్న బిజెపి ఇన్చార్జ్ ఎన్ విష్ణువర్ధన్ రెడ్డి. కర్నూలు జిల్లా మంత్రాలయం నియోజవర్గం మంత్రాలయం మండలం మాధవరం గ్రామంలో తెలుగుదేశం జనసేన పార్టీ బిజెపి పార్టీ మూడు పార్టీల ఏంటి కూటమి సభ జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా భారీ నీటిపారుదల శాఖ మంత్రి కర్నూలు జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు నిమ్మల రామానాయుడు గారు, విద్యుత్ శాఖ మాత్యులు గొ ట్టిపాటి రవికుమార్ గారు, కర్నూలు ఎంపీ బస్తీ పాటి నాగరాజు గారు, హాజరైనారు సభాధ్యక్షులుగా కర్నూలు జిల్లా టిడిపి అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ గారు ఉన్నారు.

కర్నూలు ఇంచార్జి మంత్రులు నిమ్మరామలాయుడు గారు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ద్వారా చేసినన్ని కార్యక్రమాలు, అభివృద్ధి పనులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేయలేదని ఏ ఒక్క అభివృద్ధి కార్యక్రమం చేరపట్టలేదని రాయలసీమ ప్రాంత వాసులను గాలికి వదిలేసారని సాగునీరు తాగునీరు లేక ప్రజలు అల్లాడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్డీఏ కూటమి రెండేళ్ల పరిపాలనలో రాయలసీమకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని ముఖ్యంగా ఆర్డీఎస్ కెనాల్ మిగిలిన నీటి ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేస్తామని వివరించారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో 100% స్ట్రైక్ రేట్ తో మంత్రాలయంలో ఎన్డీఏ కూటమి జెండా ఎగరవేయాలని పిలుపునిచ్చారు.

టిడిపి ఇన్చార్జి ఎన్ రాఘవేంద్ర రెడ్డి. జనసేన పార్టీ ఇంచార్జ్ వాల్మీకి బి లక్ష్మన్న, బిజెపి పార్టీ ఇన్చార్జి ఎన్ విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ మంత్రాలయం నియోజక వర్గాన్ని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ద్వారా అన్ని విధాల అభివృద్ధి చేస్తున్నామని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి, శ్రీ కె పవన్ కళ్యాణ్ గారు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో రాబోవు కాలంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో ఎన్డీఏ కూటమి ద్వారా 100% స్ట్రైక్ రేట్ తో మంత్రాలయం నియోజకవర్గం లో ఎన్డీఏ కూటమి జెండా ఎగరవేస్తామని సభలో ప్రసంగించారు. ముఖ్య అతిథులు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంపీ బస్తిపాటి నాగరాజు సభను ఉద్దేశించి మాట్లాడారు. విద్యుత్ శాఖ మాత్యులు గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ మంత్రాలయం నియోజకవర్గం లో విద్యుత్తు శాఖ పనులు పనులు వెంటనే త్వరితగతిన పూర్తిచేయాలని విద్యుత్ శాఖ అధికారులకు కూడా ఆదేశాలు ఇచ్చారు. ఈ సభ కార్యక్రమంలో కౌతాళం మండల నాయకులు సురేష్నాయుడు,సతీష్ నాయుడు, వెంకటపతి రాజు, చైర్మన్ మారెప్ప, టీబీపీ కాలువ ప్రాజెక్టు చైర్మన్ టిప్పు సుల్తాన్, టిడిపి సీనియర్ నాయకులు కోసిగి ముత్తిరెడ్డి, పల్లిపాడు రాంరెడ్డి, ఒక్కరాని వెంకటేశ్వర్లు, నాడిగిన అయ్యన్న, జ్ఞానేష్, కోసిగ య్య, టిడిపి పెద్ద కడూరు మండల నాయకులు బా సలు దొడ్డి ఈరన్న, మల్లికార్జున, జనసేన పార్టీ నాయకులు రామాంజనేయులు, బివి రవిచంద్ర, సుమిత్ర, సి వీరారెడ్డి, సయ్యద్,ఏ శోబా , మరియు టిడిపి, జనసేన పార్టీ, బిజెపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో వందలాది మంది పాల్గొని సభను విజయవంతం చేశారు.

# మూసాపేట్ ఆంజనేయనగర్ రెసిడెన్స్ ఎన్నికల్లో జె. మహేందర్ ప్యానల్ ఘనవిజయం



**కూకట్‌పల్లి ప్రతినిధి, ఆగస్టు 26 (వన్‌నేషన్):** మూసాపేట్ ఆంజనేయ నగర్ రెసిడెన్స్ ఎన్నికల్లో ఘనవి జయం సాధించిన జె. మహేందర్ ప్యానల్ సభ్యులు గురువారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావుని ఆయన కార్యాలయంలో మర్యాదపూ ర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు ఎన్నికల్లో విజయం సాధించిన జె. మహేందర్ ప్యానల్ సభ్యులందరినీ ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

ఆంజనేయ నగర్ రెసిడెన్స్ అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల, కాలనీవాసుల సంక్షేమం కోసం నూతన పాలకవర్గం సమిష్టిగా కృషి చేయాలని కాలనీ అభివృద్ధికి అవసరమైన ప్రతి అంశంలో తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని వడ్డేపల్లి రాజేశ్వరరావు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కాలనీ సభ్యులు భద్రతా పరంగా కాలనీలో మరింత పటిష్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని, ప్రస్తుతం ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు సక్రమంగా పనిచేయడం లేదని వారి దృష్టికి తీసుకువచ్చారు.

దీనిపై వెంటనే స్పందించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆంజనేయ నగర్ కాలనీవాసుల భద్రతను దృష్టిలో ఉంచుకొని అవసరమైన ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించేందుకు తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చి అందుకు కావలసినటువంటి ఆర్థిక సహాయం వారికి అందజేశారు. నూతనంగా ఎన్నికైన పాలకవర్గం కాలనీవాసుల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ అందరి సహకారంతో ఆంజనేయ నగర్‌ను మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని వడ్డేపల్లి రాజేశ్వరరావు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల శేఖర్ గుప్తా, జె. మహేందర్ ప్యానల్ సభ్యులు, కాలనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పోచారం డివిజన్‌లో గ్రామ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పెద్దపీట...

(1వ పేజీ తరువాయి)

మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వెంకటపురం బాలాజీ వెంకటేశ్వర స్వామి గుడి చైర్మన్ శ్రీ నీరుడు కుమార్, మహిళా విభాగం నాయకురాలు ఎర్ర మాధవి, బద్దం కుమార్, ఈశ్వర్ యాదవ్, మెట్టు గణేశ్ యాదవ్,బద్దం నర్సింహా రెడ్డి, పల్లె బాబురావు గౌడ్, ఎర్ర రాజు, బద్దం మల్లికార్జు న్ రెడ్డి అలాగే యూత్ కాంగ్రె స్ అధ్యక్షులు యుగేందర్ రెడ్డి, వినోద్ కుమార్, చంద్ర కాంత్, కర్రె అశోక్, చెట్టిపల్లి ముత్యం, బుడిగె కృష్ణ, రాఘవాచారి, అరుణ్ తేజ్, నత్తి కృష్ణ, అబేదా బేగం, చంద్రమౌళి, ప్రభాకర్ గౌడ్, సుభాష్, ఆంజనేయు లు గౌడ్, లక్ష్మి, నాగరాజు, సత్యనారాయణ, లక్ష్మణ్ గౌడ్, మధు బాబు, నాగుల పల్లి శ్రీనివాస్, విజయ్ గౌడ్, శివ సాయి గౌడ్, సతీష్ తదితరులు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు నాయకులు ఈ కార్యక్రమం లో పాల్గొని విజయవంతం చేశారు.

# 22 ఏ భూములపై ఉధృత పోరాటం

**- 22 ఏ భూములపై కదం తొక్కిన నాయకులు - న్యాయం జరిగే వరకు వెనక్కి తగ్గం**






**కూకట్పల్లి ప్రతినిధి, ఆగస్టు 26 (వన్ నేషన్):** కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్బి డివిజన్ ఎన్.ఆర్. ఎస్.ఏ కాలనీ కమ్యూనిటీ హాల్ లో22ఏ భూముల సమస్యపై కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ మంత్రివర్యులు హరీశ్‌రావు, లోక్‌సత్తా అధినేత జయ ప్రకాశ్ నారాయణ సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడు తూ ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తూ ప్రజాప్రయోజ నాలను పరిగణనలోకి తీసుకోకుండా నిర్ణయాలు తీసుకుంటోందని ఆరోపించారు. ఎన్నో ఏళ్లుగా పట్టా భూముల్లో నివసిస్తున్న ప్రజల ఆస్తులను 22ఏ జాబితాలో చేర్చడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. భూసమస్యపై ప్రజల తరపున ఉధృతమైన పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. అవసరమైతే ప్రజలకు న్యాయం జరిగే వరకు పోరాటాన్ని మరింత తీవ్రతరం చేస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భూదందాకు పాల్పడుతున్నారని ఆరోపిస్తూ.. ప్రజల భూముల విషయంలో ప్రభుత్వం తన నిర్ణయాన్ని ఉపసంహరించు కోకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ప్రజలకు న్యాయం జరిగే వరకు తాము పోరాటం కొనసాగిస్తామని, అవసరమైతే ప్రజల కోసం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తాను ఆమరణ నిరాహార దీక్ష కు సిద్ధమని హెచ్చరించారు. ప్రజల ఆస్తులను కాపాడేందుకు ఎంతటి పోరాటానికైనా సిద్ధమని స్పష్టం చేశారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి కార్యక్ర మాలపై దృష్టి పెట్టకుండా ఉన్న భూములను నమ్ముకోవ డంపైనే దృష్టి సారిస్తోందని విమర్శించారు.

లోక్ సత్తా అదినేత జయ ప్రకాష్ నారాయణ్ మాట్లాడుతూ ప్రభుత్వం అంటే ప్రజలకు అండగా ఉండాలని అంతే కానీ ప్రజలకు గుది బండగా మారకూడదు అని అన్నారు..అన్ని ఆధారాలతో ఉన్న ఈ భూములను ఎలా 22ూ లో చేర్చుతారు... ఇదీ నిజంగా ప్రజలను ఇబ్బంది పెట్టడమే అని ఆవేదన వ్యక్తం చేశారు....అంతే కాకుండా అధికారులు కూడా ఇవన్నీ చూసి చూడనట్లు ఉండటం దారుణమైన విషయం అని ప్రభుత్వం ఈ నిర్ణయం మార్చుకునే వరకు ప్రజల పక్షాన పోరాడతా ము అని అన్నారు...ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ,లోక్ సత్తా అదినేత జయ ప్రకాష్ నారాయణ్,రాగిడి లక్ష్మారెడ్డి,మాజీ కార్పొరేటర్లు మందడి శ్రీనివాసరావు, సబీహా గౌసుద్దీన్, పగడాల శిరీషా బాబు రావు, ముద్దం నరసింహ యాదవ్, పండాల సతీష్ గౌడ్, తూము శ్రావణ్ కుమార్, జూపల్లి సత్యనారాయణ, మాధవరం రంగా రావు మరియు శేర్లింగంపల్లి నాయకులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధుడు బుసాని బాబూరావు శతజయంతి వేడుకలకు ఘనంగా శ్రీకారం

**- ప్రజా సేవ, సామాజిక న్యాయం, సమాజ అభ్యున్నతికి అంకితమైన మహనీయుడి సేవలకు ఘన నివాళి -గాంధీ భవన్ ట్రస్ట్‌లో నిర్వహించిన కార్యక్రమానికి పలువురు ప్రముఖుల హాజరు**




**హైదరాబాద్, ఆగస్టు 26 (వన్‌నేషన్):** స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక సేవకుడు డాక్టర్ బుసాని బాబూరావు వర్మ జన్మ శత వార్షికోత్సవ వేడుకలకు బుధవారం ఘనంగా శ్రీకారం చుట్టారు. ఆయన ప్రజా సేవ, సామాజిక న్యాయం, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి చేసిన సేవలను స్మరించుకుంటూ 2026 ఆగస్టు 26 నుంచి 2027 ఆగస్టు 26 వరకు శతజయంతి కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లోని గాంధీ సెంచినరీ హాల్‌లో నిర్వహించిన ప్రారంభ కార్యక్రమానికి పలువురు రాజకీయ, సామాజిక, పరిపాలనా, వైద్య రంగాలకు చెందిన ప్రముఖులు హాజరై బుసాని బాబూరావు సేవలను స్మరించుకున్నారు.కార్యక్రమానికి బీసీ సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, , తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, ప్రభుత్వ సలహాదారులు కె. కేశవరావు, వి. హనుమంతరావు, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి కె.వి. రమణాచారి తదితరులు విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు. అలాగే రిటైర్డ్ డీఆర్‌డీఓ డైరెక్టర్ ఎన్. దివాకర్, రిటైర్డ్ ఉస్మానియా జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ గోపాల్ కృష్ణ తదితరులు కార్యక్రమానికి హాజరై బుసాని బాబూరావు వర్మ సేవలను కొనియాడారు.అనేక కీలక బాధ్యతల్లో సేవలు

బుసాని బాబూరావు వర్మస్వాతంత్ర్యసమరయోధుడిగా దేశ స్వాతంత్ర్యోద్యమంలో భాగస్వామ్యం కావడంతో పాటు అనంతరం ప్రజా సేవకు తన జీవితాన్ని అంకితం చేశారు. గాంధీ భవన్ ట్రస్ట్ చైర్మన్‌గా, బుర్గుల రామకృష్ణారావు ట్రస్ట్ చైర్మన్‌గా సేవలందించారు. జాతీయ బీసీ కమిషన్, ఆంధ్రప్రదేశ్ బీసీ కమిషన్‌లో సభ్యుడిగా పనిచేశారు. ఆర్థిక కమిటీ చైర్మన్‌గా, వరంగల్ ఎల్‌బీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్ చైర్మన్‌గా, ఎగ్జిబిషన్ సొసైటీ కార్యనిర్వాహక కమిటీ సభ్యుడిగా కూడా ఆయన కీలక బాధ్యతలు చేపట్టారు.

వెనుకబడిన వర్గాల అభ్యున్నతి, సామాజిక సమానత్వం, విద్య, ప్రజా సంక్షేమం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పలువురు అతిథులు పేర్కొన్నారు. తండ్రి ఆశయాలను కొనసాగిస్తున్న కుమారుడుబుసాని బాబూరావు వర్మ కుమారుడు బి. వెంకటేశ్వర్ రావు, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి, కుటుంబ సభ్యులతోకలిసి శతజయంతివేడుకలను నిర్వహించారు తండ్రి ప్రజా సేవా స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు పరిచయం చేయడం, ఆయన ఆశయాలను కొనసాగించడం లక్ష్యంగా ఏడాది పాటు వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

బుసాని బాబూరావు వర్మ జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయమని, స్వాతంత్ర్య పోరాటం నుంచి సామాజిక న్యాయం వరకు ఆయన సాగించిన ప్రయాణాన్ని యువతకు పరిచయం చేయాల్సిన అవసరం ఉందని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, కిమ్స్ హాస్పిటల్స్ కొండాపూర్ డాక్టర్ వరుణ్ బి ఎమ్మెస్ , ఎం సి హెచ్, (సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ), ఎఫ్ఎంఏఎస్ ఎఫ్ఏ ఎల్ఎస్, ఫెక్రసి, ఫెలోషిప్ ఇన్ కోలోరెక్టల్ సర్జరీ కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ & కోలోరెక్టల్ సర్జన్91 99085 03577 ।శ్రేయోభిలాషులు, ప్రముఖులు పాల్గొని శతజయంతి వేడుకలను విజయవంతం చేశారు. అనంతరం అతిథులకు హై టీ ఏర్పాటు చేశారు.

# అక్షర సూర్యుడికి సాహితీ పురస్కారం



**హైదరాబాద్, ఆగస్టు 26 (వన్‌నేషన్):** ప్రముఖ కవి, రచయిత, అనువాదకుడు, బహుభాషావేత్త, 42 సాహితీ సంపుటాల సృజనకర్త డా. నలిమెల భాస్కర్ డా. దేవులపల్లి రామానుజరావు 109వ జయంత్యు త్సవం సందర్భంగా సాహితీ పురస్కారం ప్రదా నం చేశారు. తెలంగాణ సారస్వత పరిషత్తు, హైదరాబాద్‌లో జరిగిన ఈ కార్యక్రమం సాహితీవేత్తలు, విద్యార్థులు, యువత, అభిమానుల సమక్షంలో ఆత్మీయంగా సాగిందఈ సందర్భంగా డా. నలిమెల భాస్కర్ సాహిత్యం, కవిత్వం, అనువాద ప్రక్రియలపై చేసిన సుదీర్ఘ ప్రసంగం సభికులను విశేషంగా ఆకట్టుకుంది. ఆయన ప్రసంగాన్ని సభికులు ఆద్యంతం నిశ్శబ్దంగా, ఆసక్తిగా ఆలకించడం ఆయన సాహితీ సాధనకు, భావవ్యక్తీకరణకు ఉన్న విలువకు నిదర్శనంగా నిలిచింది. తన సాహితీ ప్రయాణాన్ని ప్రస్తావిస్తూనా బాటలో నడుస్తున్న మరో బాటసారి డా. పెరుక రాజు" అని భాస్కర్ గుర్తుచేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఇదే సందర్భంగా డా. నలిమెల భాస్కర్ రచించిన 'శిరసెత్తిన శిఖరాలు' గ్రంథంపై డా. పెరుక రాజు రాసిన సమీక్ష నేటి ఆంగ్ల పత్రిక లో ప్రచురితమైంది. ఈ విషయాన్ని సభలో పలువురు సాహితీవేత్తలు అభినందించారు.

# సామాజిక వ్యవస్థాపకతపై రెండు రోజుల వర్క్‌షాప్ విజయవంతం



**హైదరాబాద్, ఆగస్టు 26 (వన్‌నేషన్):** ఫలక్‌నుమా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చీూా ఆధ్వర్యంలో "సామాజిక వ్యవస్థాపకత" అంశంపై రెండు రోజుల వర్క్‌షాప్‌ను విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ శ్రీ విజేంద్ర మరియు శ్రీ రామకృష్ణ విద్యార్థులకు సామాజిక వ్యవస్థాపకత యొక్క ప్రాముఖ్యత, సామాజిక సమస్యలను గుర్తించడం, వాటికి వినూత్న పరిష్కారాలను కనుగొనడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులతో వివిధ గ్రూప్ యాక్టివిటీస్, చర్చలు, ప్రశ్నోత్తరాలు, ప్రాక్టికల్ యాక్టివిటీస్ మరియు PPT ప్రజెంటేషన్లు నిర్వహించి వారిని చురుకుగా భాగస్వాములను చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థులు సమాజంలోని సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేసే బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని అన్నారు. సామాజిక వ్యవస్థాపకత ద్వారా యువతలో సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు మరియు సామాజిక బాధ్యత పెంపొందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి డా. శశికళ, డా. బాబూరావు మరియు డా. మల్లేశ్ సమన్వయకర్తలుగా వ్యవహరించారు. విద్యార్థులు ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొని వివిధ కార్యకలాపాల ద్వారా తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ రెండు రోజుల వర్క్‌షాప్ విద్యార్థుల్లో సామాజిక బాధ్యత, సృజనాత్మక ఆలోచన మరియు సమాజాభివృద్ధి పట్ల నిబద్ధతను పెంపొందించడంలో ఎంతగానో ఉపయోగపడింది.

# శాంతి, ప్రేమ, సోదర భావమే ప్రవక్త బోధన..

## మిలాద్ ఉన్ నబి వేడుకలలో బండి రమేష్



**కూకట్పల్లి ప్రతినిధి, ఆగస్టు 26 (వన్ నేషన్):** ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌లో మిలాద్ ఉన్ నబీ పర్వదినాన్ని పురస్కరించుకుని ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అరవింద్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన వేడుకల్లో టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ ముస్లిం సోదరులకు మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు తెలియజేశారు. మహ్మద్ ప్రవక్త బోధించిన శాంతి, ప్రేమ, సోదరభావం, మానవత్వం వంటి గొప్ప విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని అన్నారు. సమాజంలో అన్ని మతాల ప్రజలు పరస్పర గౌరవం, ఐక్యతతో కలిసి మెలిసి జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మరియు మైనార్టీ నాయకులు దండుగుల యాదగిరి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు ,మాకినేని వినోద్ ,కిరణ్ గౌడ్, నల్లోల్ల రాజేందర్, శివ యాదవ్, విజయ్ కాంత్ రెడ్డి, రాకేష్ గౌడ్, అంజద్, ముస్తఫా అలీ, ఆదిల్ పఠాన్, మున్ను, దీపక్, సతీష్ పటేల్, అస్లాం, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# "గృహప్రవేశ వేడుకలకు హాజరైన భాస్కర్ల చంద్రశేఖర్ "



**నందవరం ఆగస్టు 26(వన్ నేషన్):** మాచాపురం గ్రామానికి చెందిన చాకలి మల్లికార్జున నూతన గృహప్రవేశ వేడుకలు ఎమ్మిగనూరులో బుధవారం ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్రశేఖర్, మార్కెట్ యార్డు చైర్మన్ కురువ మల్లయ్య, నందవరం మండల టీడీపీ అధ్యక్షులు ఖాసింవలి, సోమలగూడూరు వెంకట రామిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన గృహానికి చేరుకున్న టీడీపీ నాయకులకు మల్లికార్జున కుటుంబ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు.వారిని శాలువా, పూలమాలలతో సన్మానించి ఆత్మీయంగా ఆహ్వానించారు.నూతన గృహంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో వారు పాల్గొన్నారు. మల్లికార్జున కుటుంబ సభ్యులు నూతన గృహంలో సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.కుటుంబ సభ్యులందరికీ భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మల్లికార్జున కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా ముచ్చటించి,నూతన గృహప్రవేశం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పేట సామేలు,మాచాపురం మాబుహుస్సేన్,రంజాన్ తదితరులు పాల్గొన్నారు.

# సంతు వ్లాగర్స్ వీసా కన్సల్టెన్సీ & తన్విక్ ఇంటీరియర్స్& రియల్ ఎస్టేట్ ప్రారంభోత్సవం

### ముఖ్య అతిథిగా తెలంగాణ స్టేట్ రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ మల్ రెడ్డి రాంరెడ్డి



**మన్సూరాబాద్, ఆగస్టు 26 (వన్ నేషన్):** మన్సూరాబాద్ డివిజన్‌లో సంతు వ్లాగర్స్ వీసా & తన్విక్ ఇంటీరియర్స్ & రియల్ ఎస్టేట్ సంస్థల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆహ్వానం మేరకు తెలంగాణ స్టేట్ రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ మల్ రెడ్డి రాంరెడ్డి, మన్సూరాబాద్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ పోచబోయిన సురేష్ యాదవ్, హాజరై సంస్థల నిర్వాహకులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ప్రారంభమైన సంస్థలు ప్రజలకు నాణ్యమైన, విశ్వసనీయమైన సేవలు అందిస్తూ మంచి గుర్తింపు పొందాలని, వ్యాపార రంగంలో విజయవంతంగా ముందుకు సాగుతూ మరింత అభివృద్ధి సాధించాలని కోరుకున్నారు.

# మల్కాజ్ గిరి డిగ్రీ కాలేజీలో రుతుక్రమంపై అవగాహన సదస్సు






**మల్కాజిగిరి, ఆగస్టు 26 (వన్ నేషన్):** రుతుక్రమం పట్ల విద్యార్థినులు అపోహలు వీడి, ఆరోగ్యం--పరిశుభ్రతపై అవగాహన పెంపొందించుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మల్కాజిగిరి ప్రిన్సిపల్ ఆచార్య బండి రాజు సూచించారు. కళాశాలలో మంగళవారం ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్, అంజనీ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో రుతుక్రమంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఆచార్య బండి రాజు మాట్లాడుతూ రుతుక్రమం మహిళల సహజ శారీరక ప్రక్రియ అని, దీనిపై బహిరంగంగా చర్చించేందుకు విద్యార్థినులు సంకోచించాల్సిన అవసరం లేదన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యకరమైన అలవాట్లను పాటించడం ద్వారా అనేక ఆరోగ్య సమస్యలను నివారించవచ్చని తెలిపారు. విద్యార్థినులు తమ ఆరోగ్యం పట్ల అవగాహనతో, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో అంజనీ ఫౌండేషన్ చీఫ్ కో-ఆర్డినేటర్ భవాని కొమరశెట్టి వక్తగా పాల్గొని రుతుక్రమ పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణ, అపోహల నివారణ తదితర అంశాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా మెన్‌స్ట్రువల్ కప్స్ గురించి వివరించి, వాటి ఉపయోగం, ప్రయోజనాలు, పరిశుభ్రత పాటించాల్సిన విధానం తదితర అంశాలను విద్యార్థినులకు తెలియజేశారు. అంతే కాకుండా ఇది పర్యావరణానికి కూడా హితకారి అని తెలియజేసారు. రుతుక్రమంపై ఉన్న అపోహలను తొలగించుకుని, ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని సూచించారు. 'కప్ ఆఫ్ కాన్ఫిడెన్స్--ఫ్లో ఫార్వర్డ్: ఫ్రమ్ సైలెన్స్ టు స్ట్రెంగ్త్' అనే నినాదంతో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థినులు, మహిళా అధ్యాపకులు పాల్గొన్నారు. చివరిలో విద్యార్థుల అనేక సందేహాలకు సమాధానాలను ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్ డా. స్వాతి నిర్వహించారు.

# మంత్రులకు ఘన సన్మానం..

### ఎమ్మిగనూరు నీటి ప్రాజెక్టులు, అభివృద్ధిపై ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి చర్చలు



**ఎమ్మిగనూరు, ఆగస్టు 26 (వన్ నేషన్):** ఎమ్మిగనూరులోని R&B గెస్ట్ హౌస్‌లో కర్నూలు జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డా. నిమ్మల రామానాయుడు, రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి శ్రీ గొట్టిపాటి రవికుమార్, కర్నూలు ఎంపీ శ్రీ బస్తిపాటి నాగరాజు, టీడీపీ జోనల్ కోఆర్డినేటర్ శ్రీ పెల్లకూరు శ్రీనివాసులు రెడ్డి, కర్నూలు పార్లమెంట్ అధ్యక్షులు శ్రీ గుడిసె ఆదికృష్ణమ్మ, టీడీపీ ప్రతినిధులను ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు మంత్రులు, ముఖ్య నాయకులతో ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని సాగునీరు, తాగునీరు, నీటి ప్రాజెక్టులు మరియు వాటి పురోగతిపై విస్తృతంగా చర్చించారు. నియోజకవర్గ రైతులకు సాగునీరు, ప్రతి గ్రామానికి తాగునీరు అందించేందుకు చేపట్టాల్సిన చర్యలను వివరించారు. అనంతరం 'రెండేళ్ల చీణూ ప్రభుత్వం -- నమ్మకం, అభివృద్ధి, సంక్షేమం' ఇంటింటి ప్రచారం, SIR (Special Intensive Revision) ప్రక్రియ ప్రస్తుత పరిస్థితి, అలాగే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల ప్రణాళిక, పార్టీ కార్యక్రమాలపై నాయకులతో ఎమ్మెల్యే గారు చర్చించారు. ఎమ్మిగనూరు నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లేందుకు పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే గారు తెలిపారు. అనంతరం మంత్రులు, ఎంపీ, పార్టీ ముఖ్య నాయకులతో కలిసి మంత్రాలయం చేరుకుని శ్రీ గురు రాఘవేంద్ర స్వామి మఠంలో ప్రత్యేక దర్శనం చేసుకున్నారు.

# కాచిగూడలో ఘనంగా 'సుగంధిక్' పెర్ఫ్యూమ్ స్టోర్ గ్రాండ్ ఓపెనింగ్

**- ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ - అన్ని సువాసనలపై ఎంఆర్‌పీపై 50 శాతం ప్రారంభ ఆఫర్ నిర్వాహకులు వి. సందీప్**



**హైదరాబాద్, ఆగస్టు 26 (వన్‌నేషన్):** ప్రీమియం సువాసనలు, పెర్ఫ్యూమ్‌లు, సౌందర్య సాధనాలు, హోమ్ ఫ్రాగ్రెన్స్ ఉత్పత్తులకు వేదికగా 'సుగంధిక్ -- ది పెర్ఫ్యూమ్ స్టోర్'ను హైదరాబాద్ కాచిగూడ ఎక్స్ రోడ్‌లో ఘనంగా ప్రారంభించారు. యాక్సిస్ బ్యాంక్ పక్కన ఏర్పాటు చేసిన ఈ నూతన స్టోర్ గ్రాండ్ ఓపెనింగ్ కార్యక్రమానికి అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. భారతదేశంలో రూపొందించిన నాణ్యమైన సువాసనలను వినియోగదారులకు అందించడమే లక్ష్యంగా సుగంధిక్ స్టోర్‌ను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రతి వ్యక్తి వ్యక్తిత్వానికి, అభిరుచికి, సందర్భానికి అనుగుణంగా విభిన్న రకాల సువాసనలు అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. ప్రీమియం నాణ్యత, దీర్ఘకాలం నిలిచే సువాసనలు, ఆకర్షణీయమైన ప్యాకేజింగ్‌తో వినియోగదారులకు ప్రత్యేక అనుభూతిని అందించేలా స్టోర్‌ను తీర్చిదిద్దినట్లు తెలిపారు. పెర్ఫ్యూమ్‌లతో పాటు సౌందర్య సాధనాలు, హోమ్ ఫ్రాగ్రెన్స్ ఉత్పత్తులను కూడా అందుబాటులో ఉంచారు.




### ప్రారంభోత్సవ సందర్భంగా 50 శాతం తగ్గింపు

సుగంధిక్ గ్రాండ్ ఓపెనింగ్ సందర్భంగా వినియోగదారుల కోసం ప్రత్యేక ఆఫర్‌ను ప్రకటించారు. అన్ని సువాసనలపై ఎంఆర్‌పీపై 50 శాతం వరకు తగ్గింపు అందిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ఆఫర్ ద్వారా కొత్త వినియోగదారులు సుగంధిక్ ఉత్పత్తులను అనుభవించే అవకాశం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. సువాసన మాత్రమే కాదు.. అది మీ సంతకం' అనే నినాదంతో సుగంధిక్ తన ఉత్పత్తులను వినియోగదారులకు పరిచయం చేస్తోంది. వారసత్వం, హస్తకళ, ఆధునిక సువాసనల సమ్మేళనంగా తమ బ్రాండ్‌ను అభివృద్ధి చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కాచిగూడ పరిసర ప్రాంతాల ప్రజలకు ప్రీమియం పెర్ఫ్యూమ్‌లు, కాస్మెటిక్స్, హోమ్ ఫ్రాగ్రెన్స్ ఉత్పత్తులు ఒకే చోట అందుబాటులోకి రావడం సంతోషకరమని నిర్వాహకులు పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని ప్రాంతాలకు విస్తరించేందుకు ప్రణాళికలు ఉన్నట్లు తెలిపారు. స్టోర్ చిరునామా: కాచిగూడ ఎక్స్ రోడ్, యాక్సిస్ బ్యాంక్ పక్కన, హైదరాబాద్--500027. ఫోన్: 9866048827, 8978648827, 9848027767

# బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితిపై నిరసన



**రంగా రెడ్డి జిల్లా, ఆగస్టు 26 (వన్‌నేషన్):** బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితిలో అన్ని వర్గాల ప్రజలకు ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ పలువురు గణేష్ మండపం వద్ద నిరసన ధర్నా నిర్వహించారు. ఉత్సవ సమితిలో కొన్ని వర్గాల వారికే ప్రాధాన్యం ఇస్తూ బడుగు, బలహీన వర్గాల ప్రజలను దూరంగా ఉంచుతు న్నారని వారు ఆరోపించారు. ఈ సందర్భంగా బొర్రా రవి మాట్లాడుతూ.. గణనాథునికి సేవ చేసే అవకాశం అన్ని వర్గాల ప్రజలకు కల్పించాలని డిమాండ్ చేశారు. సుమారు 40 ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన బాలాపూర్ గణేష్ ఉత్సవ కమిటీలో ప్రస్తుతం కొన్ని వర్గాలకు చెందిన వారే కొనసాగుతున్నారని, గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని ముందుకు వెళ్లాల్సిన బాధ్యత కమిటీపై ఉందన్నారు.

ఊరిలో జరిగే అన్ని కార్యక్రమాల్లో అన్ని కులాల వారిని కలుపుకొని కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, అయితే బాలాపూర్ గణేష్ ఉత్సవాల సమయంలో మాత్రం కొన్ని వర్గాల వారు మాత్రమే కలిసి ఉత్సవాలు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. ఉత్సవాల నిర్వహణ ఖర్చులు, ఇతర వివరాలను గ్రామస్థులకు తెలియనివ్వడం లేదని అన్నారు. బయటి నుంచి వచ్చే భక్తులకు ఏర్పాట్లు చేస్తున్నామని చెబుతూ.. ఊరి పండగ అయినప్పటికీ ఊర్లోని ప్రజలకు సరైన వసతులు లేకుండా చేస్తున్నారని ఆరోపించారు. ఈ పద్ధతిని మార్చుకొని అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని కొత్త కమిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

బాలాపూర్ గణేష్ లడ్డూ విషయంలో కొన్ని వర్గాల వారికే ప్రాధాన్యం ఇస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంపై కమిటీని ప్రశ్నిస్తే బెదిరింపులకు దిగుతున్నారని ఆరోపించారు. హుండీ లెక్కలను బాలాపూర్ ఊర్లోని దేవాలయాల్లో లెక్కించకుండా వారి ఇంటిలో లెక్కపెట్టుకోవడం ఎంతవరకు కరెక్ట్ అని ప్రశ్నించారు. ఉత్సవ సమితి తమ డిమాండ్లపై స్పందించకపోతే భవిష్యత్ కార్యాచరణ ప్రకటించి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

నిరసనకు స్థానికుడు పోరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి మద్దతు ప్రకటించారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన బాలాపూర్ గణేష్ ఉత్సవ కమిటీలో అధ్యక్షుడితో పాటు ఇతర సభ్యులు ఎవరనే వివరాలను ప్రజలకు బహిర్గతం చేయాలని నిరసనకారులు డిమాండ్ చేశారు.

Printed, Published and Owned by **K.YOUVARAJ** Published at H.No.16-1-427/1, MARUTHI NILAYAM, SAIDABAD, HYDERABAD-59. Printed at ALLAZ PRINTING PRESS H.No. 22-8-147, CHATTA BAZAR, HYDERABAD- 500002, Editor: **K.YOUVARAJ**, RNI No. APTEL/2010/33523, **E-mail: onenation014@gmail.com.**